
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.0
కనిష్ఠం 21.4

ANDHRAJYOTHY



సూర్యాపేట

5

శనివారం 9 నవంబరు 2024



సన్నిధి ఆలయంలో సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు



పాదయాత్రకు హాజరైన ప్రజలు
మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు, సంగెం శివయ్య వద్ద సంకల్పం తీసుకున్నా.. మూసీ పునరుజ్జీవం చేసి తీరుతా.. మూసీని ప్రక్షాళించకుంటే నా జన్మ దండగ అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. శుక్రవారం వలిగొండ మండలం సంగెం బ్రిడ్జి వద్ద చేపట్టిన మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రతో స్థానిక ప్రజలు మూసీ కాలుష్యంతో పడుతున్న ఇబ్బందులను, మూసీ ప్రక్షాళన ఆవశ్యకతను వివరించారు. ఈ ప్రాంతంలోని వివిధ కులవృత్తులు, రైతులతో సీఎం మమేకం అయ్యారు.
- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)

శివ సంకల్పం తీసుకున్నా
పునరుజ్జీవం తథ్యం

సంగెం వద్ద వాహనం నుంచి మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన ఒక సంకల్పంతో చేపట్టామని, ఎవరు అడ్డుపడ్డా పూర్తిచేస్తామన్నారు. మూసీ నది ఉప్పొంగినప్పుడు సంగెం-వలిగొండ, జూలూరు-పెద్దరావులపల్లి అండర్ బ్రిడ్జీలు మునిగిపోవంతో భువనగిరి, బీబీనగర్, చౌటుప్పల్, వలిగొండ మండలాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో నూతనంగా ఫ్లైఓవర్ బ్రిడ్జీలు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విన్నవించారని, అందుకు పూర్తిస్థాయి నివేదికను అందించాలని, వెంటనే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. మూసీ నది ఒడ్డున వెలిసిన భీమలింగం శివన్న దర్శనానికి ఏర్పాటు చేస్తామన్నారు. రూ.2కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్‌ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగని సీఎం భావోద్వేగానికి గురయ్యారు. ఒకనాడు మంచినీటిని అందించిన మూసీ, ప్రస్తుతం మురికి కూపంగా మారి విషాన్ని చిమ్ముతోందన్నారు. పాలకులు పగబట్టారా...దేవుడు శాపం పెట్టిండా... అని మూసీ పరివాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కులవృత్తులు చేసుకునే పరిస్థితి కూడా లేదని, ఇక్కడి చెరువుల్లో చేపలు బతికే స్థితి లేకపోవడంతో మూసీ పునరుజ్జీవం చేయాలని కోరుతున్నారని అన్నారు. ఇక్కడ పండిన పంటలను తినే పరిస్థితి లేదని, పశువుల పాలు తాగాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి ఉందన్నారు. పాడి పంటలతో ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు, ప్రస్తుతం భూములు విక్రయించాల్సిన పరిస్థితి ఉందన్నారు. బీఆర్‌ఎస్ నేతలకు దోచుకోవడమే తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదని, అందుకే మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ ప్రజల ప్రయోజనాల కోసం మూసీ ప్రక్షాళనకు పూనుకున్నామని వెల్లడించారు. నల్లగొండ జిల్లా ప్రజలు మీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్ మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నావని ప్రశ్నించారు. నల్లగొండ పౌరుషాల గడ్డ అని, మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారని అన్నారు.

జోష్ నింపిన సీఎం మూసీబాట

» సవాళ్లు.. ప్రతిసవాళ్లతో వాడీవేడిగా ప్రసంగం
» కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం

.. వివరాలు6 లో



» నదిపై బ్రిడ్జీలు నిర్మిస్తాం
» వెంటనే నిధులు కూడా మంజూరు చేస్తాం
» పునరుజ్జీవంతోనే ఈ ప్రాంత ప్రజలకు ప్రయోజనం
» సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి

స్థానిక ప్రజలతో సీఎం మమేకం

మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర వలిగొండ మండలం సంగెం బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సాయంత్రం 3.30గంటలకు సంగెం వద్దకు ఆయన చేరుకున్నారు. తొలుత మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగానికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగాన్ని సీఎం గుండెలకు హత్తుకున్నారు. అనంతరం మూసీ నదిలో పడవలో ప్రయాణించి నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడారు. మూసీ కాలుష్యం కారణంగా కులవృత్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో చర్చించారు. ఈ ప్రాంతంలో పండిన పంటలను కొనుగోలు చేయడంలేదని రైతులు సీఎంతో ఆవేదన వ్యక్తంచేశారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాంత ప్రజలతో సీఎం మమేకం అయ్యారు. మూసీ ప్రక్షాళనతోనే ఈ ప్రాంతం...

- మిగతా 6వ పేజీలో...



రాజకీయాలకతీతంగా ప్రక్షాళన

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



చౌటుప్పల్: కోటి మంది ప్రజలకు ఇబ్బందిగా మారిన మూసీ ప్రక్షాళనకు పార్టీలు, రాజకీయాలకతీతంగా ముందుకు రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన చేపడితే బుల్డోజర్లకు అడ్డంగా పడుకొని ఆపుతామని టీఆర్‌ఎస్‌కు చెందిన బిల్లా, రంగా అయిన కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎవరు అడ్డు వచ్చిన బుల్డోజర్లతో తొక్కుకుంటూ మూసీ ప్రక్షాళనను ముందుకు తీసుకెళ్తామన్నారు. జైలులో పెడితే యోగా చేసి స్లిమ్‌గా తయారై బయటికి వస్తానని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

రాజకీయాలు చేయొద్దు

● ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



మూసీ ప్రజల బతుకలతో రాజ కీయాలు చేయొద్దని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నా మూసీ గురించి ఏనాడూ పట్టించుకోలేదన్నారు.మూసీ మురికి తో ఈ ప్రాంతం కాలుష్యంగా మారిందన్నారు. ప్రక్షాళనను అడ్డుకుంటామని చెప్పడం అర్థరహితమన్నారు.

న్యూస్ బాక్స్

శాంతి కోసమే సంకల్ప పాదయాత్ర



మఠంపల్లికి చేరుకున్న పాదయాత్ర

మఠంపల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): శాంతి కోసమే సంకల్ప పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మట్టపల్లి దేవస్థాన ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండనవీన్ తెలిపారు. ముక్కూరు లక్ష్మీనరసింహచారి ఆధ్వర్యంలో ఎంఎన్ శ్రీనివాసన్ సమక్షంలో నిర్వహించిన 25వ సంకల్ప పాదయాత్ర శుక్రవారం కోదాడలో ఉదయం ప్రారంభమై సాయంత్రం మట్టపల్లి క్షేత్రానికి చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం చేపట్టిన ఈ యాత్ర విజయవంతం కావడం అభినందనీయమన్నారు. నృసింహుడి దీక్షదారులతోపాటు 200 మందికిపైగా కాలినడకన అనుసరిస్తూ రాత్రి 7గంటలకు క్షేత్రానికి చేరుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలనే ఉద్దేశంతో ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు ముక్కూరు పీఠం వ్యవస్థాపకుడు శ్రీనివాసన్ తెలిపారు.

ఆంధ్రా టూ తెలంగాణ

● అక్రమంగా తరలివస్తున్న ధాన్యం లారీలు ● సరిహద్దులో అధికారుల వైఫల్యం



ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యం రాకుండా ట్రాక్టర్లను అడ్డుకుంటున్న పోలీసులు

కోదాడ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నుంచి రైతులు పెద్దఎత్తున ధాన్యాన్ని తెలంగాణకు తీసుకొస్తున్నారు. సరిహద్దులో నిఘా లేకపోవడంతో ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యాన్ని తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు, రైస్‌మిల్లులకు తెచ్చి విక్రయిస్తున్నారు. సరిహద్దు వద్ద సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు కేవలం ఫ్లెక్సీకే పరిమితమైంది. అక్కడ సిబ్బంది లేకపోవడంవల్ల నియంత్రించే వారు కరువవ్వడంతో ధాన్యం అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఈ సంవత్సరం వానాకాలంలో కోదాడ డివిజన్‌లో 1.30లక్షల ఎకరాల్లో వరిపంట సాగుచేశారు. సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల ఆలస్యం కావడంతో కోదాడ డివిజన్‌లో వరి కోతలు వెనుకబడ్డాయి. బోర్లు, బావులు, చెరువుల కింద ప్రస్తుతం వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించడంతో కోదాడ సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామాలైన జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్లపాడు, బల్సుపాడు, అన్నారం, బూదవాడ, అనుమంచిపల్లి, ఎస్ఎం పేట, గండ్రాయితోపాటు వత్సవాయి మండలం నుంచి కూడా ధాన్యం పెద్దఎత్తున లారీల్లో తరలివస్తోంది. ఆ ప్రాంతంలో వరినాట్లు ముందుగా వేయడంవల్ల వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోనస్ ఇవ్వకపోవడంతో తెలంగాణలో విక్రయిస్తే ఎక్కువ ధర వస్తుందని ఆశించిన రైతులు ఈ ప్రాంతానికి చెందిన రైతుల పేరుమీద ధాన్యం విక్రయిస్తున్నారు. మరికొంత మంది రైస్‌మిల్లులకు విక్రయిస్తున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో తెలంగాణ ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటాకు రూ.2,320 ప్రకటించగా, ఇందుకు అదనంగా రూ.500 బోనస్‌ను ప్రభుత్వం ప్రకటించింది. దీనివల్ల రైతుకు ఎకరానికి అదనంగా సుమారు రూ.16వేల లాభం చేకూరుతుంది. దీంతో రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ రైతుల పేరు మీద ధాన్యం విక్రయించినందుకు ఎకరాకు రూ.6వేల నుంచి రూ.7వేల వరకు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ రైతులు ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెద్ద మొత్తంలో ధాన్యాన్ని తెలంగాణలో విక్రయించినట్లు అక్కడి రైతులు పేర్కొంటున్నారు. సరిహద్దులో రాత్రివేళ లారీల ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్దఎత్తున తెలంగాణకు ధాన్యం తరలిస్తున్నారు.

చెక్‌పోస్ట్‌లో నిఘా వైఫల్యం

పక్క రాష్ట్రం నుంచి ధాన్యం రాకుండా సరిహద్దులో గట్టి నిఘా ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సివిల్ సప్లయిస్, రెవెన్యూ, మార్కెటింగ్ శాఖ అధికారులతో చెక్‌పోస్టును ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు సరిహద్దులో అధికారులు పర్యవేక్షించాలని కోరింది. అందుకనుగుణంగా కోదాడ మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లెక్సీ అయితే ఏర్పాటు చేశారు. కానీ సిబ్బంది మాత్రం లేరు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులే అప్పుడప్పుడు ట్రాక్టర్లను వెనక్కి పంపుతున్నట్లు చెక్‌పోస్టు సిబ్బంది తెలిపారు.

పటిష్ఠ నిఘా ఏర్పాటు చేస్తాం



తెలంగాణలోకి ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యం రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే చెక్‌పోస్టును ఏర్పాటు చేశాం. చెక్‌పోస్టు వద్ద సిబ్బంది అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం. చెక్‌పోస్టు వద్ద సిబ్బంది లేని విషయం మాకు తెలియదు.

సూర్యనారాయణ, ఆర్డీవో

తప్పుల్లేకుండా నమోదు చేయాలి

● కుటుంబ సర్వే జిల్లా ప్రత్యేకాధికారి అనితా రాంచంద్రన్



సమావేశంలో మాట్లాడతున్న అనితా రామచంద్రన్, పక్కన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట(కలెక్టరేట్), నవంబరు 8, ఆంధ్రజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో ఎన్యూమరేటర్లు ప్రతీ ఇంటికి వెళ్లి తప్పుల్లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి అనితా రాంచంద్రన్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి సమగ్ర కుటుంబ సర్వేపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్వేలో ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర కీలకమైందన్నారు. సర్వేలో సందేహాలుంటే అధికారులతో నివృత్తి చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 3,64,832 ఇళ్లను గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం 310కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 18.41 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయాలకు రావొచ్చని అంచనా వేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డీఆర్‌డీవో అప్పారావు, సీపీవో కిషన్, డీఏవో శ్రీధర్‌రెడ్డి, డీఎస్‌వో రాజేశ్వర్, ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, మునిసిపల్ కమిషనర్లు శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, రమాదేవి, రామదుర్గారెడ్డి, శ్రీనివాసరెడ్డి, డీసీవో పద్మజ, వివిధ శాఖల అధికారులు శిరీష, శ్రీనివాసనాయక్, రాంచందర్‌రావు, ప్రసాద్, అనసూయ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచాలి

● జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్



ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి మారుతి ప్రసాద్, పాల్గొన్న న్యాయవాదులు

హుజూర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): భారత న్యాయవ్యవస్థ పట్ల న్యాయవాదులు నమ్మకం కలిగించేలా కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో న్యాయసేవా దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని న్యాయ పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్య రాజ్యపాలకులకు శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ విభాగాలను ఏర్పాటుచేశారన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారం న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. న్యాయశాఖ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేయాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. కేసులు పెరగడం వల్లే న్యాయ స్థానాలపై పనిభారం పెరుగుతుందన్నారు. పెండింగ్ కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జక్కుల వీరయ్య, కాలువ శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, రాఘవరావు, సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్, నట్టె సత్యనారాయణ, సైదాహుస్సేన్, రంగారెడ్డి, ఎస్ఐ ముత్తయ్య పాల్గొన్నారు.

సర్వేలో తప్పులు జరగకుండా చూడాలి

● ఆర్డీవో వేణుమాధవరావు



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

ఆత్మకూర్(ఎస్), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కుటుంబ కులగణన సర్వేలో తప్పులు జరగకుండా చూడాలని ఆర్డీవో వేణుమాధవరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్యూమరేటర్లు సర్వేలో ముందు సూచించిన విధంగా నమోదు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీవో హసిన్, ఎంఈవో ధారాసింగ్, ఆర్ఐలు స్వప్న, ప్రదీప్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

● జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి పి.శ్రీవాణి

పెన్‌పహాడ్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి పి.శ్రీవాణి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం దోసపాడు గ్రామపంచాయతీ పరిధిలో గల జంగాలపడే కాలనీలో అబినా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల ముందు మత్తుపానీయాలు, డ్రగ్స్, గుట్కా తీసుకుంటే, చిన్నారులు కూడా అలవాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు వీటికి దూరంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల నోడల్ అధికారి వస్రాంనాయక్‌ను ఆదేశించారు. పిల్లలకు టీకాలు వేయించి వారి ఆరోగ్యాలు మెరుగుపడే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కాలనీలో హాస్టల్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరగా, జిల్లా అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తమ భర్తలు మద్యంతాగి కొడుతున్నారని పలువురు మహిళలు ఏడుస్తూ ఆమెకు ఫిర్యాదు చేశారు. ఎవరైనా మద్యం మత్తులో వేధిస్తే టోల్‌ఫ్రీ నెం:15100కు ఫోన్ చేయాలన్నారు. అంతకు ముందు మినీ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. కాలనీలోని పాఠశాల అభివృద్ధికి అడ్వకేట్ హుస్సేన్ రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దవుకు మల్లయ్య, కోర్టు ప్రధాన కార్యదర్శి కీత పద్మజ, న్యాయవాదులు సత్యనారాయణ పిళ్లై, తళ్ళమల్ల హుస్సేన్, ప్రవీణ్, వేణుబలరాం, వెంకటరత్నం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీవాణి

వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలి

● జిల్లాపశువైద్యాధికారి శ్రీనివాసరావు

హుజూర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పశువులకు వ్యాధులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ శిబిరాన్ని మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ సంపత్‌రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, కొట్టు బాబు, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని గానుగుబండలో జరిగిన సీపీఐ మండల కౌన్సిల్ సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం విక్రయించడానికి రైస్ మిల్లుల వద్దకు వెళ్లిన రైతులను దళారులు గేటు వద్దే ఆపి తమకు నచ్చిన ధరకు ఇస్తేనే లోపలికి అనుమతిస్తూ దళారీలు రైతులను బిచ్చగాళ్లగా చూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వమే నేరుగా రైతులనుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు రోజుకో ధర నిర్ణయిస్తూ రైతులను దోచుకుంటున్నారని, గత సంవత్సరం ఉన్న ధర కూడా నేడు లేదన్నారు. ప్రతీ మిల్లు వద్ద ఒక ప్రభుత్వ అధికారిని నియమించి నేరుగా ధాన్యం కొనుగోలుచేసి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చేవ వెంకన్న, మామిడి శ్రీను, పంగ సైదులు, షేక్ మదార్ పాల్గొన్నారు.

వైభవంగా మట్టపల్లివాసుడి కల్యాణం

మఠంపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి క్షేత్రంలో రాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యాకల్యాణం శుక్రవారం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలుడికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం ఆర్జిత కైంకర్యాలు కొనసాగాయి. అనంతరం కల్యాణమూర్తులకు నిత్య కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



కృష్ణమ్మకు హారతి ఇస్తున్న అర్చకులు

ఉపాధికోసం వలస పోతున్నాం..



వలిగొండ : గతంలో మా కుటుంబాలు మూసీ పరివాహక ప్రాంతం నుంచి తెచ్చిన మట్టితో కుండలను చేసేది, అప్పుడు పండుగలు, శుభకార్యాలకు మంచి గిరాకి ఉండేది. రానురాను మూసీ నది కాలుష్యంగా మారి కుండలను చేస్తుంటే దుర్గంధం వస్తోంది దీంతో పాటు కుండ కూడా పగిలిపోతోంది. అన్నికష్టాలకు ఒర్చుకుని కుండలను తయారు చేసి ఇతర మార్కెట్‌కు తీసుకెళ్తే మీరు సంగెం గ్రామం మూసీ ప్రాంతానికి చెందిన వారు కనుక మీ కుండలు వద్దని కొనుగోలు చేయకపోవడంతో వృత్తి దెబ్బతిన్నది. కుటుంబం గడవటం కష్టమైంది. ఈ కారణంతో జీవనోపాధి కోసం ఇతర ప్రాంతానికి వలస వెళ్లాను. వ్యవసాయ పనులు కూడా చేయలేకపోతున్నాం. వరినాట్లు వేస్తే చర్మ వ్యాధులు వస్తున్నాయి. ఇక్కడి రైతులు బిహార్ నుంచి కూలీలను తీసుకువచ్చి వ్యవసాయ పనులు చేయించినా ఒక ఏడాది వచ్చిన కూలీలు తిరిగిరావడానికి నిరాకరిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నదిని ప్రక్షాళన చేస్తే మళ్లీ తిరిగి మా గ్రామాలకు చేరుకుంటాం.

● తాడూరి వెంకటేశం, కుమ్మరి వృత్తిదారుడు

కులవృత్తులు దెబ్బతిన్నాయి



మూసీ సమీపంలో నివాసం ఉంటున్నా, మా కులవృత్తులు దెబ్బతిన్నాయి. పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. గౌడన్నలు గీసిన కల్లు కూడా కాలుష్యమైంది. తాటికొమ్మలు లేకుండా మోడుబారుతున్నాయి. మూసీనది గతంలో మంచినీటి నదిగా ఉండేది కానీ కాలుష్యంతో మురికినీరుగా మారింది. ఈ నీటితో మాకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇక్కడ దిగుబడులు రావడం లేదు, వచ్చినా మార్కెట్లో గిట్టుబాటు ధర రావడం లేదు.సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రకటించగానే మా కులవృత్తులదారులకు పునరుజ్జీవం పోసినట్లయ్యింది. గతంలో పదవుల కోసం పాదయాత్రలు చేసిన నాయకులను చూశాం కానీ, ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని మొదటిసారిగా చూస్తున్నాం. మా తాతలు ఈ మూసీనదిలో చందమామ చేపలను పట్టుకొని తినేవారు.ఇప్పుడు ఆ చేపలు లేవు, మేము తినే పరిస్థితి లేదు. మూసీ నదిని ప్రక్షాళన చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నా.

● చిలుక నాగరాజు, చేనేత కార్మికుడు.

పూర్వ పేరు..టీటీడీ తరహా తీరు

● యాదాద్రి నుంచి ఇక యాదగిరిగుట్ట

● టీటీడీ తరహాలో పాలకమండలి

● గుట్ట ఆలయ సమీక్షలో సీఎం



ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

భువనగిరి అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇక నుంచి యాదాద్రి స్థానంలో ఆన్‌లైన్, ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆలయానికి సంబంధించి అన్నిరకాల టికెట్లపై యాదగిరిగుట్ట అనే పదాన్ని వాడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవాలయానికి ప్రత్యేక పాలకమండలి ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సీఎం పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం ఆయన దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేదపండితులు వేదఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావు ఆలయ అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, ఖర్చు, భవిష్యత్ ప్రణాళిక తదితర అంశాలపై పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం ప్రెసిడెన్సియల్ సూట్‌లో జరిగిన వైటీడీఏ అధికారులతో సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడారు.గుడి ప్రాశస్త్యం దెబ్బతినకుండా అభివృద్ధికి బాటలు వేసేందుకు సాంప్రదాయానికి సంబంధించిన అన్నిపనులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 15న ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భవిష్యత్‌లో జరిగే సమావేశానికి అన్ని అంశాలతో సమీక్షలో పాల్గొనాలని ఆదేశించారు. గోశాలను మోడల్‌గా అభివృద్ధి చేసి గోవులు, గోశాలను దత్తత తీసుకునేందుకు భక్తుల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించాలన్నారు. యాదగిరికొండపై కేశఖండన, భక్తులు నిద్రించేందుకు సమగ్రనివేదిక రూపొందించాలన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని, లోపాలు సవరించాలని, ప్రత్యేకంగా మరోసారి తనిఖీ చేస్తానని వెల్లడించారు. సాంప్రదాయానికి సంబంధించిన పనులకు ప్రాధ్యానం ఇవ్వాలన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల ఆలయ పరిధిలో వచ్చేలా ప్రణాళికలు రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక అందించాలన్నారు. కళాశాల నిర్మాణానికి దాతల సహకారం తీసుకోవాలని సూచించారు. అనంతరం సమీక్షలో గోపురం బంగారు తాపడం, వేద పాఠశాల నిర్మాణం వంటి అంశాలపై దేవాదాయ ప్రిన్సిపాల్ కార్యదర్శి శైలజారామయ్యర్ పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్, భక్తులకు వసతి గృహాల నిర్మాణం, కల్యాణకట్ట, పుష్కరిణి, అన్నప్రసాదం కాంప్లెక్స్, బస్టాండ్, ప్రెసిడెన్షియల్ విల్లాస్ తదితర అంశాలపై సమీక్షించారు. సమీక్షలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీలు దాన కిషోర్, శైలజరామయ్యర్, శ్రీనివాసరాజు, యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన భగీరథ కార్యక్రమం



వలిగొండ : మూసీనది ప్రక్షాళన ఓ భగీరథ వంటి గొప్ప కార్యక్రమమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత పాలకుల హయాంలో మూసీనది నిరాదరణకు గురైందన్నారు. మూసీనదిని మంచినీటిగా మార్చడానికి పాలకులకు మనసు ఒప్పలేదన్నారు. ఈ మూసీ ప్రక్షాళన అనేది ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అన్నారు. ఈ కల ఇప్పుడు సాకారం చేసుకుందామని, ఈ ప్రక్షాళన కోసం అనేక మంది పోరాటాలు చేశారని, తనతో పాటు ఎమ్మెల్యేలు, మందుల సామేల్, వేముల వీరేశం కూడా ప్రజాఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. మూసీనదిని పునరుజ్జీవం చేస్తే అనేక కులవృత్తులు ఆర్థికంగా బలపడుతాయన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు మూసీనదికి అడ్డుతొలిగే ప్రయత్నం చేస్తే చరిత్ర హీనులుగా మారుతారన్నారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఎవరూ నమ్మవద్దన్నారు.



కొండపై తిరుమాడవీధులో నడుచుకుంటూ వస్తున్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు

మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం



వలిగొండ:ప్రతిపక్షాపార్టీలు ఎన్ని అవాంతరాలు కలిగించినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మూసీనది సుందరికీకరణ చేస్తామని సీఎం ప్రకటించిన ప్పుడు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. సీఎం నిర్ణయానికి ప్రజలంతా అండగా ఉంటారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో మూసీ ప్రక్షాళన చేయలేదన్నారు. బిర్లా, రంగాలు మూసీ ప్రక్షాళనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్, హరీ‌ష్‌రావులను దృష్టిలో పెట్టుకుని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు వారికి అవసరం లేదా అన్నారు.

మూసీనది మురిసింది



వలిగొండ: సీఎం రేవంత్‌రెడ్డి యాత్రతో మూసీ నది మురిసిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్న ప్రజాపాలనకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. బావ, బావ మరుదులు హైదరాబాద్‌లోని చాదర్ ఘాట్ బ్రిడ్జి పైనుంచి మూసీలో దూకి భీమలింగం వద్ద తేలితే మూసీనది పరిస్థితి అర్థం అవుతుందన్నారు. గత పాలకులు పదేళ్లలో వందేళ్ల దోపిడీ చేశారని ఆరోపించారు. సీఎం తన జన్మదినం రోజున మూసీ ప్రాంత ప్రజల బాధలు చూడడానికి రావడంతో ఇక్కడి ప్రజలు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

సీఎం మూసీబాటతో కాంగ్రెస్‌లో జోష్

● కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన సీఎం ప్రసంగం



యాదాద్రి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీబాట కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. సీఎం తన జన్మదినాన్ని పురస్కరించుకుని యాదాద్రిభువనగిరి జిల్లాలో పర్యటించారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో పర్యటించి స్థానిక నేతల్లో ఉత్సాహాన్ని నింపారు. మూసీనది పునరుజ్జీవం ఆవశ్యకతలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలు దాటినా మ్యానిఫెస్టో హామీలను నెరవేర్చలేదన్న బీఆర్‌ఎస్, బీజేపీ, ఇతర నేతల విమర్శలకు మూసీబాట ద్వారా తిప్పికొట్టే ప్రయత్నాలు చేశారు. సీఎం ప్రసంగంలో బీఆర్‌ఎస్, బీజేపీలపై ఘాటైన విమర్శలు చేశారు. ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనను సంకల్పసిద్ధితో చేపడుతుండగా, ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. తన వెంట నడుస్తానన్న హరీష్, కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తేదీ చెప్పాలని, తాను రెడీ అని సీఎం ఛాలెంజ్ చేయడం శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో వేదిక కింద ఉన్న కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు వేశారు. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే కుక్కచావు తప్పదని, ఈ పాదయాత్ర ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా జనవరిలో ఉందని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. చిన్నతనంలోనే తనకు సీఎంగా అయ్యే అవకాశం వచ్చిందని, మూసీని ప్రక్షాళన చేయకుంటే తన జన్మ దండగా అని స్థానికుల్లో రాజకీయ సెంటిమెట్‌ను సీఎం తీసుకెళ్లారు. సభలో సీఎం స్థానిక ఎమ్మెల్యేల మెజార్టీని ప్రస్తావిస్తుండగా కార్యకర్తలు ఈలలు, కేకలతో కేరింతలు కొట్టారు. ముఖ్యమంత్రి పర్యటన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

సీఎంను కలిసేందుకు కార్యకర్తల ఉత్సాహం

భువనగిరిఅర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి):యాదగిరిగుట్ట పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు కార్యకర్తలు ఉత్సాహం చూపించారు. కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అఖండ దీపారాధన చేసే సమయంలో అప్పటివరకు ఉత్తర తిరువీధులో ఎదురు చూస్తున్న కార్యకర్తలు సీఎం తూర్పు రాజగోపురం వైపు వెళ్తుండగా నేతలంతా అడ్డుగా రావడంతో సీఎం, మంత్రులు ఇబ్బందిపడ్డారు. సీఎంతో పాటు ఆలయంలోకి కొంతమంది నేతలు ఆలయంలోకి చొచ్చుకుపోగా, మరికొందరు వెళ్లకుండా పోలీసులు ద్వారబంధనం చేశారు. గతంలో జరగని విధంగా మధ్యాహ్నం సీఎం పూజ, దర్శనాలు ముగిసే వరకు ద్వారబంధనం చేశారు. తిరిగి సీఎం బయటకు వచ్చేటప్పుడు కూడా కార్యకర్తలు శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీపడ్డారు.

తీన్మార్ మల్లన్న డుమ్మా

సీఎం పర్యటనకు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్), ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరుకాలేదు. ఉమ్మడిజిల్లా ఎమ్మెల్యేలు పాల్గొనగా యాదాద్రి జిల్లాకు చెందిన వీరిద్దరూ పర్యటనలో పాల్గొనపోవడంపై స్థానిక నేతలు చర్చించుకున్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్పించండి

భువనగిరి రూరల్ : ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మార్పించేలా సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించాలని కోరుతూ ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావును కలిసి విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దైవదర్శనానికి వచ్చిన రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు వెళ్లగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పక్కనే ఉన్న హనుమంతరావును కలిసి బాధిత రైతులు తమ గోడును విన్నవించారు.

పోలీసులతో వాగ్వాదం

సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లే క్రమంలో భువనగిరి మండలం బొల్లేపల్లిలో స్థానికులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. రోడ్డుపై వెళ్తున్న ప్రజలను పోలీసులు మందలించడంతో గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. సీఎం పర్యటించిన దారి వెంట ఉదయం 11గంటల నుంచి రాత్రి 7గంటల వరకు అన్ని రకాల దుకాణాలను మూసివేయించారు.

నిరుత్సాహానికి గురైన రావి కుటుంబసభ్యులు.

బొల్లేపల్లిలో రావి నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించేందుకు ఆయన కుటుంబ సభ్యులు చిత్రపటం ఏర్పాటు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటయోధుడిగా బొల్లేపల్లికి చెందిన రావి నారాయణరెడ్డి సుపరిచితుడు. ఈ క్రమంలో సీఎంపర్యటన షెడ్యూల్‌లో లేకున్నప్పటికీ రావి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అయితే సీఎం ఆగకుండా వెళ్లడంతో నిరాశ చెందినట్లు రావి మనుమరాలు రావి ప్రతిభ, మనమడు టీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రావి సురేందర్‌రెడ్డి అన్నారు.

గుట్టలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ

భువనగిరి అర్బన్, నవంబరు 8 (ఆంధ్యజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం స్వామికి సువర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమశాస్త్రరీతిలో వేడుకలు నిర్వహించిన అర్చకులు సుప్రభాతసేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకించి తులసిదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమాది పూజలు సాంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో ఆండాళ్ అమ్మవారిని అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. మహిళ భక్తుల మంగళనీరాజనాల నడుమ ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. శివాలయంలో రామలింగేశ్వరస్వామికి నిత్యపూజలు, యాగశాలలో చండీయాగం చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 14,24,782 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

శిశువులకు వైద్యాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి



జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభిస్తున్న చిన్నపిల్లల వైద్యనిపుణులు

నార్కట్‌పల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణను భావితరం(చిన్నపిల్లల) వైద్యులు ఛాలెంజ్‌గా తీసుకోవాలని పలువురు చిన్నపిల్లల వైద్య నిపుణులు అన్నారు. పిడియాట్రిక్ అకాడమీ నల్లగొండ(పాన్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి లోని కామినేని వైద్య, విద్యా కళాశాల (కిమ్స్) సహకారంతో కళాశాల్లోని ధన్వంతరీ హాల్‌లో నవజాత శిశువుల వైద్యంపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు చిన్నపిల్లల వైద్యనిపుణులు పాల్గొని తమ సలహాలనిచ్చారు. 800గ్రాముల బరువుతో జన్మించిన నవజాత శిశువును కూడా సంపూర్ణఆరోగ్యవంతులుగా మారుస్తున్నామన్నారు.నవజాత శిశువును బతికించడంతో పాటు పూర్తి ఆరోగ్యంతో సమాజానికి అందించే బృహత్తర బాధ్యత రాబోయే తరం చిన్నపిల్లల వైద్యులపై ఉందని సదస్సు అభిప్రాయపడింది. ఎముకలు, మెదడు, వెంటిలేషన్ సమస్యలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అమెరికాలోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉండే పరికరాలే నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ అందుబాటులోకి వచ్చాయన్నారు. నార్కట్‌పల్లి కామినేనిలో ఈ తరహా ఉచిత వైద్య సదుపాయం అందిస్తున్నామని కామినేని పిడియాట్రిస్టు వైద్య విభాగం డాక్టర్లు చెప్పారు. కాగా ప్రముఖ పిడియాట్రిస్టులు అర్జున్‌కుమార్, సతీశ్, అన్ని, వెంకట్‌గౌతమ్‌రెడ్డి, యాదయ్య, రితేశ్, కాఫిల్ ఖాన్, సురేశ్ థామస్, సాక్షిలు తమ అనుభవాలను భావితరం డాక్టర్లకు వివరించారు. డాక్టర్ సంతోశ్‌కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వ్యవహరించిన సదస్సులో కాలేజీ ప్రిన్సిపాల్ బాబాసాహెబ్ కూడగి, పాన్ చైర్మన్ వీర్లపాటి సుధాకర్, రంగారావు, రామ్మోహన్ పాల్గొన్నారు.





మూసీనదిలోకి బోట్‌లో వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, కాల్వ వెంట సీఎంతో పర్యటిస్తున్న ఎంపీ చామల, ఎమ్మెల్యేలు వీరేశం, అనిల్‌కుమార్‌రెడ్డి




సభలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నారి అయిలయ్య

యాదాద్రిభువనగిరి జిల్లాలోని మూసీనది వెంట సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఆద్యంతం ఆసక్తిగా సాగింది. నాయకులు, కార్యకర్తలు వెంట రాగా సందోహం నెలకొంది.



సీనియర్ నేత వీహెచ్‌ను కలిసిన ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు





మూసీ సంగెం బ్రిడ్జిపై కాంగ్రెస్‌శ్రేణులు, మూసీ ముచ్చట పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు







విపక్ష నేతల ముందస్తు అరెస్టులు

(ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్)

యాదాద్రిభువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల బీఆర్‌ఎస్, వామపక్ష నేతలను పోలీసులు ముందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీఆర్‌ఎస్ నేతలను అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం సరైన విధానంకాదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆలేరులో అర్ధరాత్రి నుంచే నాయకులను అదుపులోకి తీసుకున్నారు. చిట్యాల మండలంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకుని మునుగోడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని, అదేవిధంగా చౌటుప్పల్‌లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గృహనిర్బంధం చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై నాయకులను వదిలిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును బీఆర్‌ఎస్, వామపక్ష నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లకుండా అరెస్టులు చేయడం సరికాదన్నారు.

● బీమేశ్వరా..పాహిమాం



సంగెం మూసీ వద్ద బీమేశ్వర లింగాన్ని ఆలింగనం చేసుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి

● ఎట్లుందీ.. గీత వృత్తితో ఉపాధి



సంగెం నుంచి పాదయాత్రలో భాగంగా గీత కార్మికుడితో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

● స్వాగతం సీఎం గారు..



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, వీరేశం

● అన్నా నీ చిత్రం..



రేవంత్‌రెడ్డి చిత్రంతో నేసిన వస్త్రాన్ని సీఎంకు అందజేస్తున్న చేనేత కళాకారుడు

● మళ్లొస్తా.. కలుస్తా



అభివాదం చేస్తున్న వెళ్తున్న సీఎం

మంత్రుల స్వాగతం

● సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు రఘువీర్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బాలునాయక్, వేముల వీరేశం, దానం నాగేందర్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు.

పునరుజ్జీవం తథ్యం

(5వ పేజీ తరువాయి)

సస్యశ్యామలం అవుతుందని స్థానికులు సీఎంకు విజ్ఞప్తి చేశారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలోనే

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు యాదాద్రి జిల్లాలో పర్యటించారు. ముందుగా సీఎం పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో వైటీడీఏ, జిల్లా అధికారులతో యాదగిరిగుట్ట దేవస్థాన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వలిగొండ మండలం సంగెం వద్దకు చేరుకొని మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఎం బిజీబిజీగా గడిపారు. ఉదయం హెలీకాప్టర్‌లో వచ్చిన సీఎం సాయంత్రం రోడ్డుమార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

నేడు నల్లగొండకు ఎమ్మెల్సీ కోదండరాం రాక

నల్లగొండ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం శనివారం నల్లగొండకు రానున్నారు. మధ్యాహ్నం 3గంటలకు టీఎన్జీవో భవన్‌లో నిర్వహించనున్న తెలంగాణ జనసమితి జిల్లా ప్లీనరీ సమావేశంలో పాల్గొననున్నారు. సాయంత్రం 4గంటలకు పౌర ప్రజాసంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యోగ ఉపాధ్యాయులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహిస్తారని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి తెలిపారు.

మాజీ జడ్పీటీసీ అరెస్ట్

తిప్పర్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండల మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్‌ను తిప్పర్తి పోలీసులు శుక్రవారం ఉదయం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 2020 సంవత్సరంలో భూతగాదాలో రేగట్టె నవీన్‌రెడ్డి అనే వ్యక్తిని సైదులుగౌడ్ తుపాకీతో బెదిరించారు. దాంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదైంది. అప్పుడు సైదులుగౌడ్‌ని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. అనంతరం బెయిల్‌పై వచ్చి వరుసగా వాయిదాలకు హాజరుకాకపోవడంతో నల్లగొండజిల్లా స్పెషల్ మొబైల్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ)ను జారీ చేసింది. దాంతో పోలీసులు శుక్రవారం సైదులుగౌడ్‌ను ఆయన నివాసంలో అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా జడ్జి రిమాండ్ తరలించారు.

నెమ్మానిలో స్తంభించిన పాలన

» 3 నెలలుగా సెలవులో పంచాయతీ కార్యదర్శి » సంతకం పెట్టలేని స్థితిలో ఇన్‌చార్జి కార్యదర్శి » గందరగోళంగా పంచాయతీ నిర్వహణ

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామ పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీకి సంబంధించి ట్రెజరీలో వేతన నిధులున్నా 7 నెలలుగా సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దుస్థితి. కనీసం చనిపోయిన పంచాయతీ స్వీపర్‌కు కూడా బకాయి వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. కారోబార్ ఉద్యోగే కార్యదర్శిగా తప్పనిసరై అత్యవసర విధులు నిర్వహిస్తున్నవైనం స్తంభించిన పాలనకు అద్దం పడుతోంది.

నార్కట్‌పల్లి-ఆంధ్రజ్యోతి




నెమ్మానిలో పైప్‌లైన్ నీటి లీకేజీ

గ్రూప్-1 పరీక్షలు రాసేందుకు నెమ్మాని గ్రామ పంచాయతీ కార్యదర్శి 3 నెలల క్రితం సెలవుపై వెళ్లాడు. దీంతో జువ్విగూడెం పంచా యతీ కార్యదర్శి గాదరి రమేష్‌ను నెమ్మానికి పంపించారు. అయితే అప్పటికే రమేష్ పక్ష వాతం వల్ల కనీసం సంతకం కూడా పెట్టలేని పరిస్థితి. ఈ కారణంగానే వేతనాల కోసం ట్రెజరీకి 11-09-2024 రోజున రాసిన రూ2, 15,100ల చెక్కు స్పెసిమెన్ సంతకం పోలక వెనక్కి వచ్చింది. ఇన్‌చార్జి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో పెట్టిన స్పెసిమెన్ సంతకం చెక్‌పై పెట్టినా సంతకం పోలడం లేదు.

దీంతో ట్రెజరీ అధికారులు చెక్కును వెనక్కి పంపించారు. ఫలితంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్, వాటర్‌మన్, ఇద్దరు మురుగు కాల్వలు శుభ్రపరిచే సిబ్బంది, మరొక ట్రాక్టర్ డ్రైవర్ కలిపి 5 గురు సిబ్బంది 7 నెలలుగా జీతాలు లేకుండా నెట్టు కొస్తున్నారు. 3 నెలలుగా గ్రామంలో మరణ, ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వడం లేదు. అనారోగ్యంతో చనిపోయిన స్వీపరు బుర్రి వెంకన్నకు బకాయి వేతనం ఇవ్వలేదు

శవయాత్ర చార్జీలతో ట్రాక్టర్ నిర్వహణ

డీజిల్ పోయించేందుకు డబ్బులు లేక ట్రాక్టర్‌ను మూలనపడేశారు. ఎవరైనా గ్రామంలో చనిపోయి వారి అవసరముండి ట్రాక్టర్‌ను శవయాత్ర కోసం ఉప యోగించుకుంటే ఇచ్చే వెయ్యో, రెండు వెయ్యిలతో డీజిల్‌ను పోయించి కొన్ని రోజులు పాటు ట్రాక్టర్‌ను తిప్పి చెత్త సేకరిస్తున్న దౌర్భాగ్యం ఏర్పడింది. ట్రాక్టర్ లో పోసిన డీజిల్ డబ్బులు 3 నెలలుగా పెండింగ్‌లో ఉండడంతో డీజిల్ పోసేందుకు ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ట్రాక్టర్ వృథాగా పడి ఉంటోంది.

గ్రామస్తుల సహకారం

పంచాయతీ పాలన గ్రామస్తుల సహకారంతో నడుస్తుందనడంలో సందేహం లేదు. వేసవి కాలంలో మోటారు చెడిపోతే కొత్తది కొనడానికి డబ్బులు లేవు. దీంతో గ్రామానికి చెందిన ఓ ప్రముఖ నాయకుని విజ్ఞప్తి మేరకు మేకల వెంకట్‌రెడ్డి సొంత డబ్బులతో మోటారు కొని ఇచ్చారు. మోటారు కొనుగోలు కోసం అతడికి వ్వాల్సిన సుమారు రూ.60,000లు ఇవ్వలేని పరిస్థితి. పైప్‌లైన్ లీకేజీలను కూడా అరికట్టలేని నిస్సహాయతలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు. పంచాయతీ కారోబారే కార్యదర్శి మాదిరి బాధ్యతలను నెత్తినవేసుకని ప్రభుత్వ కార్యక్రమాలను చేయాల్సి వస్తుంది.

డీపీవోకు లేఖ రాశా



నెమ్మాని గ్రామ పంచాయతీ సిబ్బందికి 7 నెలలుగా వేతనాలు అందని మాట వాస్తవమే. ప్రస్తుత కార్యదర్శి రమేశ్ అనారోగ్యంతో చెక్‌పై ఆయన చేసిన సంతకం స్పెసిమెన్ సిగ్నేచర్‌తో పోలడం లేదు. దీంతో ట్రెజరీ అధికారులు అభ్యం తరం చేశారు. రమేశ్ స్థానం లో వేరొక కార్యదర్శికి ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వాలని డీపీవోకు లేఖ రాశాం. కానీ అక్కడి నుంచి మాకు సమాధానం, అనుమతి రాలేదు. మళ్లీ డీపీవో దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- సుధాకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.142	226	254
సూర్యాపేట	రూ.150	220	250
నల్లగొండ	రూ.150	220	250

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	586.20
టీఎంసీలు	301.3570
ఎడమకాల్వకు నీటి విడుదల	4,613
కుడికాల్వకు	6,253
విద్యుత్ కేంద్రం ద్వారా	29,151
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	64,356 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	42,356 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	మూసివేత

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	44.89 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	8,828 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	12,000క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	643.75 అడుగులు
టీఎంసీలు	4.13
ఎన్ని గేట్ల ద్వారా	1 గేటు
ఇన్‌ఫ్లో	864.11 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	415.52 క్యూసెక్కులు

మాదాపూర్‌లో హోరాహోరీగా కబడ్డీ పోటీలు


అండర్ -17 విభాగంలో విద్యార్థులకు కబడ్డీ పోటీలు

తుర్కపల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో రెండు రోజులుగా సాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం హోరాహోరీగా సాగాయి. 68వ కబడ్డీ లీగ్ దశ పోటీలను మాదాపూర్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సహకారంతో నిర్వహిస్తున్నారు. అండర్-17 బాలుర, అండర్-14 బాల, బాలికల విభాగాలకు చెందిన ఉమ్మడి 10 జిల్లాల నుంచి 10 జట్లకు లీగ్ దశ పోటీలను నిర్వహించారు. పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగులో రాత్రి 9గంటల వరకు నిర్వహించారు. తీన్మార్ మల్లన్న దగ్గర ఉండి క్రీడల నిర్వాహణను పరిశీలించారు. చివరిరోజు శనివారం సెమీఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మాల తి, పాఠశాల క్రీడల సమాఖ్య(ఎస్‌జీఎఫ్)కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ, క్రీడల నిర్వహణ పర్యవేక్షకుడు చింతపండు వెంకటేశ్వర్లు, కన్వీన ర్ లింగంపల్లి విజయ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ భాగ్యమ్మ, మాజీ సర్పంచులు కొమిరిశెట్టి నర్సింహులు, సుంకరి శెట్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు యాట పెంటయ్య, పలుగుల శ్రీనివాస్ సీత రాజు, మీడియా కోఆర్డినేటర్ బొమ్మ రవీందర్, పీడీ వెంకట్‌రెడ్డితో పాటు వివిధ కమిటీలకు చెందిన స్వచ్ఛంద కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు

» జిల్లా కలెక్టర్ తనిఖీలో బహిర్గతం » ఏఈఓ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి సస్పెన్షన్, ఏవోకు షోకాజ్ నోటీస్

గుర్రంపోడు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలకు పాల్పడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీచేసి అప్పటికప్పుడే ఉత్తర్వులు జారీచేశారు. కొప్పోలులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రా రంభించారు. ఈ కేంద్రానికి పరిసర గ్రామాలైన ఆరెగూడెం, బుడ్డారెడ్డిగూడెం గ్రామాల రైతులు ధాన్యాన్ని తీసుకొస్తుంటారు. అయితే శుక్రవారం కొప్పోలు, చామలేడులోని ధాన్యం కొనుగోలు కేం ద్రాలను జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి హమాలీలు తూకం వేస్తున్న బస్తాలో ధాన్యాన్ని మా యిశ్చరైజర్ (తేమ) మిషన్‌తో పరిశీలించారు. తేమ 17 శాతానికి కొప్పోలు కొనుగోలు కేంద్రం లో తేమ శాతం 23 ఉన్నా కొనుగోలు చేయడాన్ని గుర్తించారు. అధికారులు అవకతవకలకు పాల్పడి కొనుగోలు చేస్తుండడంతో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) రామాంజనేయులు, పీఏసీఎస్ స్టాఫ్ అసిస్టెంట్, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ధర్మయ్యను సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అలాగే ఏవో మాధవరెడ్డికి షోకాజ్ నోటీస్ అందజేశారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ కొనుగోలు చేసి ధాన్యం మిల్లులకు తరలిస్తుండడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తాలు లేకుండా శుభ్రపర్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్‌వో వెంకటేశ్వర్లు ఉన్నారు.


కొప్పోలులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకొండ, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు. మండలంలోని మైనంపల్లితండాకు చెందిన నేనావత్ శీను, లాలు, మున్నపై కేసు నమోదు చేసినటు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

చెస్ పోటీల్లో సూర్యాపేట విద్యార్థుల సత్తా


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట స్కూల్ గేమ్స్, ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగ సమాఖ్య సంయుక్తంగా కోదాడలో నిర్వహించిన పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు సత్తాచాటారు. పోటీల్లో 200 మందికి పైగా పాల్గొనగా 20మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 20 మందిలో ఆరుగురు జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ఉన్నారు. అండర్-17బాలికల విభాగంలో ఇందిర ప్రథమస్థానం, రమ్య ద్వితీయ స్థానం, లిప్సికా, శివాని తృతీయస్థానం, తస్వీర్ నాలుగో స్థానంలో నిలిచారు. అండర్-14 బాలికల విభాగంలో శృతిక, బాలుర విభాగంలో మహేశ్వరీదీక్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ అనిల్‌కుమార్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఐదుగురు విద్యార్థులు

నిడమనూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడ్ సమీపంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వివిధస్థాయిల్లో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 7న నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో పాఠశాలకు 10వ తరగతికి చెందిన కుర్రా సిద్ధు అదేవిధంగా బాస్కెట్‌బాల్ విభాగంలో అజయ్, గౌతమ్, మధు, సంతోష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 9 నుంచి మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్ల తరుపున ఆడనున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ చింతమళ్ల రాంబాబు, పీఈటీ గజ్జి సురేష్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మౌలానా, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అంత్యక్రియలకు హాజరై.. అనంత లోకాలకు..

కనగల్, నవంబరు 8: బంధువు అంత్యక్రియలకు హాజరై స్నానం చేస్తూ వాగునీటిలో మునిగి వ్యక్తి మృతి చెందాడు. ఈఘటన నల్లగొండ జిల్లా కనగల్ మండలం పర్వతగిరి గ్రా మంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..పర్వతగిరి గ్రామానికి చెందిన నల్లబోతు లింగయ్య(65)అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు అదే గ్రామానికి చెందిన అతడి సమీప బంధువు నల్లబోతు పెంటయ్య(47) పాల్గొన్నారు. దహన సంస్కారాల ముగిసిన తర్వాత అంత్యక్రియల్లో పాల్గొన్న వారంతా కనగల్ వాగు బ్రిడ్జి వద్ద వాగునీటిలోకి స్నానాలకు దిగారు. పెంటయ్య సైతం స్నానం చేస్తూ ఇసుక క్వారీ నీటిగుంతలో మునిగాడు. గమనించిన బంధువులు కాపాడడానికి ప్రయత్నం చేశారు. అయిన అప్పటికే ఊపిరాడక మృతి చెందాడు. అనంతరం పెంటయ్య మృతదేహాన్ని బయటికి తీశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పెం టయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెంటయ్యకు భార్య ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఒకరి అంత్యక్రియలకు వచ్చి మరొకరు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

సాగర్ ఎడమకాల్వలో పడి యువకుడి మృతి


సుధాకర్(ఫైల్)

పెన్‌పహాడ్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సాగర్ ఎడమకాల్వలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అన్నారం బ్రిడ్జి గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన దివంగత కల్లెం సోములుకు ఆరు గురు కుమారులు కాగా రెండో కుమారుడు సుధాకర్. గ్రామాల్లో తిరుగుతూ గ్యాస్టవ్‌లు రిపేర్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈనెల 7న మధ్యాహ్నం 1.00 సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బైక్‌పై బయటికి వెళ్లాడు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు సుధాకర్ ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలో అన్నారం బ్రిడ్జి సమీపంలో చిక్కులవారి ఈటీ వద్ద సాగ ర్ ఎడమకాల్వకట్టపై సుధాకర్ బైక్, చెప్పులు, సెల్‌ఫోన్ కని పించాయి.దీంతో సుధాకర్ కాల్వలో పడిపోయాడని నిర్ధారించుకొని వెతకడం మొదలుపెట్టారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు గరిడేపల్లి మండలం అగ్రహారం రిజర్వాయర్ వద్ద సుధాకర్ మృతదేహం లభ్యమైంది. కాగా, మృతుడి సోదరుడు నాగరాజు తన తమ్ముడు సుధాకర్ మృతి అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి యాదగిరి తెలిపారు. సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

బ్యాంక్ మేనేజర్ బలవన్మరణం


ఖాదర్‌పాషా (ఫైల్)

డిండి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగా లేక డిండి రిజర్వాయర్‌లో దూకి బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం నల్లగొండ జిల్లా డిండిలో ఈ సంఘటన జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండకు చెందిన సయ్యద్ ఖాదర్ పాషా(48) రెండు నెలల క్రితం డిండి మండల కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్‌గా బదిలీపై వచ్చారు. ప్రతిరోజు దేవరకొండ నుంచి 40కిలోమీటర్ల దూరంలో ఉన్న డిండికి ద్విచక్ర వాహనంపై వస్తూ విధులు నిర్వర్తించి ముగించుకుని తిరిగివెళ్లేవాడు. శుక్రవారం విధులకు హాజరైన ఖాదర్‌పాషా మధ్యాహ్నం 1.15 గంటలకు బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని బ్యాంక్ సిబ్బందికి చెప్పి తన ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. మధ్యాహ్నం 3.00 గంటల వరకు బ్యాంక్‌కు రాకపోవడంతో సిబ్బంది మేనేజర్‌కు ఫోన్ చేశారు. ఫోన్ రింగ్ అయినప్పటికీ సమాధానమివ్వకపోవటంతో పరిసర ప్రాంతాల్లో వెతికారు. శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన రహదారిపై డిండి రిజర్వాయర్ దిగువన ఖాదర్‌పాషా ద్విచక్ర వాహనం నిలిపిఉంచడాన్ని గమనించిన సిబ్బంది ప్రాజెక్టు కట్టపైకి వెళ్లగా రిజర్వా యర్ కుడివైపు ఉన్న టవర్ వద్ద సెల్‌ఫోన్, చెప్పులు, సిగరెట్ లైటర్ కనిపించాయి. సిబ్బంది పోలీసులకు సమాచారమివ్వటంతో వారు ప్రాజెక్టు వద్దకు చేరుకుని జాలర్ల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 5 గంటల సమయంలో మేనేజర్ పాషా మృతదేహం లభ్యంకాగా, కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చారు. కాగా మేనేజర్ సయ్యద్ ఖాదర్ పాషా 10 రోజుల క్రితం బ్యాంక్ నుంచి బయ టకు వెళ్లి దేవరకొండకు వెళ్లాల్సి ఉండగా మతిస్థిమితం సరిగ్గా లేక నాగర్‌కర్నూల్‌కు వెళ్లాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అదే రోజు డిండి పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. రెండు రోజుల అనంతరం మేనేజర్ పాషా ఫోన్‌చేసి నాగర్ కర్నూల్‌లో ఉన్నట్లు సమాచార మివ్వడంతో కుటుంబసభ్యులు ఇంటికి తీసుకు వచ్చారు. అప్పటినుంచి బ్యాంకులో పని చేసే అటెండర్ సాయంతో మేనేజర్ నిత్యం డిండి విధులకు వచ్చి వెళ్తున్నట్లు సమాచారం. కొద్దిరోజులుగా పాషా మానసికస్థితి సరిగా లేదని బంధువులు తెలి పారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె 9వ తరగతి, కుమారుడు 8వ తరగతి చదువుతున్నాడు. మృతుడి సోద రుడు సయ్యద్ అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

ఎంజీయూ అడిట్ సెల్ డైరెక్టర్‌గా ప్రశాంతి

నల్లగొండ, నవంబరు8(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ యూనివర్సిటీ సీడీసీ విభాగం డీన్, అడిట్ సెల్ డైరెక్టర్‌గా వై.ప్రశాంతిని నియమిస్తూ రిజిస్ట్రార్ అల్వాల రవి శుక్రవారం ఉ త్తర్వులు జారీ చేశారు. ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ట్రాన్స్‌ఫార్మర్‌పై మరమ్మతు చేస్తుండగా ఘటన


ట్రాన్స్‌ఫార్మర్‌పై విగతజీవిగాఉన్న వెంకట్‌రెడ్డి

వేములపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తూ ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. శుక్రవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన మోదుగు వెంకట్‌రెడ్డి (45) గ్రామంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పొలం దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైంది. దీంతో ఆయన శుక్రవారం వెంకట్‌రెడ్డిని పొలం వద్దకు తీసుకెళ్లాడు. గ్రామంలోని సబ్‌స్టేషన్‌లో లైన్ క్లియరెన్స్ తీసుకున్నారు. అనంతరం మరమ్మతు చేసేందుకు వెంకట్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి మరమ్మతులు చేస్తుండగా పక్కనే విద్యుత్ సరఫరా కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై మరమ్మతులు చేస్తున్న వెంకట్‌రెడ్డి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన శ్రీనివాస్‌రెడ్డి సమీపంలోని రైతులను పిలిచి వెంకట్‌రెడ్డి మృతదేహాన్ని కిందకు దించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. వెంకట్‌రెడ్డికి భార్య వసంత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఫిర్యాదు అందలేదని ఎస్ఐ వెంకటేశం తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు సూర్యాపేట విద్యార్థినులు

సూర్యాపేట అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి అండర్-17 ఖో ఖో జట్టుకు సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం బాలెంల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. 8వ తరగతికి చెందిన పీ లక్ష్మీప్రసన్న, 9వతరగతికి చెందిన బాబీ శ్రావ్యలు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున ఆడనున్నట్లు హెచ్ఎం జిల్లా ప్రసాద్ తెలిపారు. విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో సోమయ్య, అశోక్, సోమచంద్రశేఖర్, సైదులు, వెంకటయ్య, ఫుల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి దుర్మరణం



కేతేపల్లి, నవంబరు8(ఆంధ్రజ్యోతి): అతివేగంగా వచ్చిన లారీ ముందు వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రం 65వ నంబర్ జతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లికి చెందిన మట్టి జోగయ్య(49)తాపీమేస్త్రి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. జోగయ్య కుమార్తె గర్భిణి కావడంతో పండ్లు తీసుకురావడానికి బైక్ నకిరేకల్‌కు వెళ్తున్నాడు.ఈ క్రమంలోస్థానిక నిమ్మలమ్మ చెరువు వ ద్ద గల సీపీయూ(క్యాటిల్ అండర్ పాస్) వంతెనపైకి రాగానే విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో జోగయ్య లారీ వెనుక చక్రాల కింద పడిపోయాడు. దీం తో జోగయ్య పొట్ట, తల పగిలి ఛిద్రమైపోయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ లారీని నిలపకుండా వెళ్తుండడంతో ఇతర వాహనదారులు అడ్డు తిరిగి లారీని నిలిపి పోలీసులకు సమాచారం అందించారు. జోగయ్య భార్య నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుమార్తె గర్భిణి కావడంతో కాన్పు కోసం పుట్టింటికి వచ్చి కేతేపల్లిలోనే ఉంది. ఈ నెల 11న కాన్పుకు వైద్యులు తేదీ ఖరారు చేశారు. కుమారుడి వివాహం కాలేదు. జోగయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కేతేపల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడం. అది వెళ్లి ముందు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కేతేపల్లి మండల కేంద్రంలో శుక్ర వారం రాత్రి జరిగింది. మండలంలోని గుడివాడ గ్రామానికి చిత్తలూరి ఎల్లగౌడ్(22), నర్సింగ్ అర్జున్ సాయి(21) కొప్పోలు గ్రామంలో జరిగిన వివాహానికి హాజరై మోటారు సైకిల్‌పై శుక్రవారం రాత్రి 7గంటలకు స్వగ్రామానికి తిరిగి వస్తున్నా రు. ఈ క్రమంలో బైక్ కేతేపల్లిలో గల ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కిందకు రాగానే అక్కడ నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దించేందుకు నిలిచి ఉంది. దీంతో మోటార్ సైకిల్‌ను వేగం తగ్గించి బస్సు వెనుకాల ఆగారు. అదే సమ యంలో విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపుకు అతివేగంగా వెళ్తున్న లారీ బైక్‌ను బలంగా ఢీకొట్టి ముందుకు వెళ్లింది. దీంతో బైక్ వేగంగా దూసుకెళ్లి నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ ఉన్న ఎల్లగౌడ్, అర్జున్ సాయి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమై నిలపకుండా వెళ్లిన లారీని పోలీసులు రెండు కిలోమీటర్ల పట్టుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజ వివరించారు. కాగా అర్జున్‌సాయిని మెరుగైన వైద్య సేవలకై హైదరాబాద్‌కు , ఎల్లగౌడ్‌ను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

నల్లగొండ క్రైం, నవంబరు 8 : నల్లగొండ పట్టణంలోని పానగల్ బైపాస్ లెప్రసీ కాలనీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు, పోలీ సు లు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న వ్యక్తిని వాహనం ఢీకొనగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం పై నుంచి పలు వాహనాలు వెళ్లడంతో శరీరం ఛిద్రమైంది. మృతుడు యాచక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు నల్లగొండ టూటౌన్ పోలీసులు అనుమానిస్తున్నారు. అతడి వయసు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వరకు ఉంటుందని మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ ఉంచామని చెప్పారు. వివరాలు తెలిసిన వారు టూటౌన్ నంబర్ 8712670176 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ రావుల నాగరాజు తెలిపారు.

సమాచారం

నేడు ఐఏఎల్ మహాసభ

సూర్యాపేట టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించే ఐఏఎల్(ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్) జిల్లా రెండో మహాసభను విజయవంతం చేయాలని న్యాయవాదుల సంఘం నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తొగటి మురళి, తాళ్లపల్లి సత్యనారాయణ, దొరపల్లి రమేష్, శ్రీనివాస్‌నాయుడు, నర్సింహారావు, గూడురి శ్రీనివాస్, నారాయణ, లతీఫ్, రాజారాం, ప్రతాప్, సైదులు పాల్గొన్నారు.

జర్నలిస్టు హరికిషన్ మృతి

మునగాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్(52) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి కోదాడ, మునగాల, నడిగూడెం మండలాల విలేకరులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరికిషన్ మృతికి సుంకర అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాస్, కొప్పుల జైపాల్‌రెడ్డి, దేవరం వెంకటరెడ్డి, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, కృష్ణ సంతాపం తెలిపారు.

టీపీటీయూ మండల కన్వీనర్‌గా వెంకన్న

మద్దిరాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) మద్దిరాల మండల కన్వీనర్‌గా మండలంలోని పోలుమళ్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాసర్ల వెంకన్నను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి నాగయ్య తెలిపారు. శుక్రవారం మద్దిరాల మండలంలోని కుక్కడం గ్రామ పాఠశాలలో ఆయన మట్లాడారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సమగ్ర శిక్షణ నూతన కార్యవర్గం

తిరుమలగిరి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగులు శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొడుగు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పోరెల్ల వెంకన్న, కోశాధికారిగా రాదారపు సోమేష్, ఉపాధ్యక్షులుగా సుస్మిత, రాజీవ్‌లు, కార్యవర్గ సభ్యులుగా స్వప్న, కవిత, పార్వతమ్మ, వాణిశ్రీ, నీరజ, సునీతలను ఎన్నుకున్నారు.

అభ్యంతరాలపై సంప్రదించాలి

సూర్యాపేట టౌన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తున్న మెడికల్ ఆఫీసర్ పోస్టులపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ లోపు లిఖిత పూర్వకంగా ధ్రువపత్రాలతో డీఎంహెచ్‌వో కార్యాలయంలో సంప్రదించాలని డీఎంహెచ్‌వో కోటాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని గవర్నమెంట్ ఆయుర్వేద డిస్పెన్సరీలో ఖాళీగా ఉన్న రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టులను ఎన్ఆర్‌హెచ్ఎం కింద కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్‌కు సంబంధించి ప్రొవిజినల్ లిస్టును వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


యాదగిరి


వెంకన్న

నూతన్‌కల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో డీటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య తెలిపారు. అధ్యక్షుడిగా ఇరుగు యాదగిరి, ఉపాధ్యక్షులుగా సుధీర్, మంగు, జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా దామల్ల వెంకన్న, కార్యదర్శులుగా పి.నర్సింహాచారి, ఎం.సైదులు, కె.మురళి, ఆర్. రవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎన్ శ్రీనివాస్, సభ్యులుగా ధనమ్మ, సుధీర్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా పాషా, అబ్రహం, దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

క్రైం పాయింట్ Crime point

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ఆత్మకూర్(ఎస్), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన గిలకత్తుల చంద్రశేఖర్ ఎద్దు శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎడ్లను మేతకు వదలగా ఏనుబాముల రోడ్డు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాయి. మేత మేస్తూ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.80వేల విలువైన ఎద్దు మృతి చెందినందున ప్రభుత్వం ఆర్థికంగా తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

పశువుల పట్టివేత

కోదాడ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని కబేళాకు తరలించడానికి సిద్ధంగా ఉంచిన 26 పశువులను పోలీసులు పట్టుకున్నారు. కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణానికి చెందిన ఎండీ గులాం, షేక్ గౌస్ తదితరులు పలు ప్రాంతాల్లో 12 ఆవులు, 3 ఎద్దులు, 5 ఆడదూడలు, 6 మగదూడలు కొనుగోలు చేసి మండలంలోని దోరకుంట గ్రామ శివారులోని ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ షెడ్‌లో ఉంచారు. వీటిని హైదరాబాద్‌లోని కబేళాకు తరలించేందుకు సిద్ధం చేయగా, సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకుని, నిందితులపై . కేసు నమోదు చేశారు.

దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం తోడ్పాటు



మోతె మండలం నర్సింహాపురంలో వెంకటేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

● కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మోతె, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. సీజీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో దేవాలయాన్ని నిర్మిస్తామన్నారు. దేవాల యాలతో ప్రజల్లో భక్తి పెరుగుతుందన్నారు. కులమతాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు పందిళ్లపల్లి పుల్లారావు, బాణోత్ మాతృనాయక్, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ, మైనంపాటి గుర్వారెడ్డి, కీసర సంతోష్‌రెడ్డి, రావుల సునితారెడ్డి, నూకల మధుసూదన్ రెడ్డి, టి.అశోక్‌రెడ్డి, పాల్వాయి సోమేశ్వరరావు, కొండా కుటుంబ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, నర్సింహాపురం గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురం, తుమ్మగూడెం గ్రామాల చెరువుల్లో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 64వేల చేప పిల్లలను వదిలి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో ప్రభుత్వం 40 లక్షల చేపపిల్లలను మత్స్యశాఖకు మంజూరు చేసిందని, ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాని ఆశ, పుల్లారావు, గుర్వారెడ్డి, సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి అశోక్ రెడ్డి, సునీతారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, ఈదయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కోదాడ టౌన్, కోదాడ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన కత్తి సత్యనారాయణకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈర్ల సీతారాంరెడ్డి, లక్ష్మారెడ్డి, సింగారెడ్డి, సుమన్‌రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, కాసాని సత్యం పాల్గొన్నారు.

సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట

పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



సూర్యాపేటలో పటేల్ రమేష్‌రెడ్డి ఇంట్లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్: రాజకీయాలకు అతీతంగా సంక్షేమానికి సీఎం పెద్ద పీట వేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఊర రామూర్తియాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీను, వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, ఫరూఖ్, దేవేందర్, యాట వెంకన్న, సోమయ్య ఉపేందర్, పిల్లల రమేష్‌నాయుడు, బంటు చొక్కయ్య, దొంతిరెడ్డి సైదిరెడ్డి, తండుశ్రీనివాస్‌గౌడ్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

● ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొండగడుపుల సూరయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేస్తున్నారని అన్నారు.

● రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, కిష్టునాయక్ అన్నారు. తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఎక్స్ రోడ్డులో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. తిరుమలగిరిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, నాయిని కృష్ణ, ధరావత్ రామోజీ, సుధాకర్, గజ్జి లింగయ్య, వెంకన్న, మల్లయ్య, అశోక్, మల్లేష్, మహేష్, శ్రీను, బాలకృష్ణ, భీం, ప్రేమ్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెయిన్‌రోడ్డు వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, దొంగరి గోవర్ధన్, గుడిపాటి సైదులు, ఝాన్సీరెడ్డి, చింతకుంట్ల వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● నాగారం మండలంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఐఎల్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అలకుంట్ల బాలకృష్ణ, పానుగంటి నర్సింహారెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, ఎం. దశరథ సోషల్ మీడియా కన్వీనర్ కోలిపాక సాయికుమార్, పాల్వాయి పరుశురాములు, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి



ఆడియో ఫస్ట్ లుక్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటఅర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కళాకారులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పల్లెనాపల్లె మ్యూజిక్ ఫస్టులుక్‌ను విడుదల చేసి మాట్లాడారు. కళాకారులు జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి పావనికృపాకర్, రాంరెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

వీరన్ననాయక్ మృతి బాధాకరం

సూర్యాపేట అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మెకానిక్ జాటోతు వీరన్ననాయక్ మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజీ వద్ద వీరన్న కుటుంబ సభ్యులకు ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేష్, అక్బర్, అనిల్‌కుమార్, యూసుఫ్ శ్రీను, నాగిరెడ్డి, రాజు, మల్లేష్, ఉపేందర్, శ్రీను, కవిత, చింటు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ నేతలు



నూతనకల్ నుంచి సీఎం పాదయాత్రకు తరలుతున్న కాంగ్రెస్ నేతలు

అర్వపల్లి, తిరుమలగిరి, నూతనకల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ మండలం సంగెం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం చేపట్టిన పాదయాత్రకు జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు అర్వపల్లి నుంచి. తిరుమలగిరి, నాగారం మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లినవారిలో నాయకులు కొడపర్తి అవిలయ్య, గుడిపెల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన మహారాజు, పాలెల్లి సురేష్, దాసరి సోమయ్య, నరేష్, పులిచర్ల ప్రభాకర్, కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జుమ్మీలాల్, అశోక్‌రెడ్డి, లక్ష్మయ్య ఉన్నారు. నూతనకల్ నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, చురికంటి చంద్రారెడ్డి, లింగాల రామచంద్రయ్యగౌడ్, పసుల రవియాదవ్, బంటు బద్రి, బద్దం వెంకట్‌రెడ్డి, నకిరేకంటి వెంకన్న తదితరులు తరలి వెళ్లారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన తర్వాతే మూసీ ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తుంగతుర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఒక పక్క మూసీ ప్రక్షాళన, మరో పక్క హైడ్రా పేరుతో ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, సాయిలు, నాగమల్లు, శ్రీనివాస్, యాకునాయక్ పాల్గొన్నారు.

రమేష్ మృతి టీడీపీకి తీరని లోటు



రమేష్ సంతాప సభలో మాట్లాడుతున్న టీడీపీ నేత వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకుడు పాల్వాయి రమేష్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో నిర్వహించిన రమేష్ సంతాప సభలో నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌తో కలిసి మాట్లాడారు. అన్ని పార్టీల నాయకులతో రమేష్ స్నేహభావంతో మెలిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, అశోక్‌రెడ్డి, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఇంజమూరి వెంకటయ్య, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, నవీన్, ధనుంజయనాయుడు, రామన్న, రమేష్‌బాబు, బట్టు మధు, నగేష్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, క్రాంతి, సైదులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక శుక్రవారం పూజలు



కార్తీక మాస పూజల్లో పాల్గొన్న మహిళలు

సూర్యాపేట టౌన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని పట్టణంలోని సంతోషి మాత దేవాలయంలో ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజాలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. అమ్మవారి సన్నిదిలోని శ్రీచక్రానికి ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా. బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవస్వామి



సూర్యాపేట రూరల్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట మునిసిపల్ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వారంలో లక్ష్మీ సమేతంగా కొలువుదీరిన స్వామివారికి పుష్పాలంకరణ చేసి భక్తులు కొలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రఘువరన్, ధర్మకర్త హరిప్రసాద్, చైర్మన్ గూకంటి రాజాబాబురెడ్డి, ముదుంబై సారిక, దేవరశెట్టి నరహరి, అనసూర్య, గవ్వ జానకిరెడ్డి, విజయలక్ష్మి, భిక్షం పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జాతీయ రహదారిపై ప్రత్యేక దృష్టి

రామకృష్ణారెడ్డి, సీఐ, మునగాల



జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టామని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. బ్లాక్ స్పాట్లలో ప్రత్యేక లైట్స్, సర్వీసు రోడ్డును మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. జాతీయ రహదారిపై తీసుకుంటున్న చర్యలపై 'ఆంధ్రజ్యోతి' తో ఆయన మాట్లాడారు.

(ఆంధ్రజ్యోతి - మునగాల)

ఆంధ్రజ్యోతి: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

సీఐ: హైవేపై 5 బ్లాక్ స్పాట్స్‌లో రాత్రి వేళ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక లైట్స్, సర్వీస్ రోడ్డు మూడు నెలల్లో ఏర్పాటవుతుంది.

ఆంధ్రజ్యోతి: రోడ్డుపై భారీ వాహనాలు నిలిపే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ: రోడ్డుపై భారీ వాహనాలు నిలపకుండా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం, రాత్రి పెట్రోలింగ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: అనుమతి లేకుండా ఇసుక వ్యాపారం చేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

సీఐ: అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: పరిమితికి మించి ఆటో, ట్రాక్టర్ ట్రాలీలలో కూలీలను తీసుకువెళుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

సీఐ: ట్రాలీలు, ఆటోలు, తదితర వాహనాల్లో కూలీలను తీసుకువెళితే ఆ వాహనదారులపై కేసు నమోదు చేస్తాం.

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND

పద్మశాలీ కుల భవనాన్ని అందుబాటులోకి తేవాలి

సూర్యాపేట అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కస్తూరి బజార్‌లో ఖాళీగా ఉన్న పద్మశాలీ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆ సంఘ కన్వీనర్ మిట్టకోల సతీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ అద్దెలు చెల్లిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైస్ మిల్లు కార్మికుల వేతనాలు పెంచాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రోషపతి కోరారు. రైస్ మిల్లు కార్మికుల రోజువారి కూలి రూ.700కు పెంచాలని శుక్రవారం హుజూర్‌నగర్‌లోని రైస్ మిల్లర్లకు నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ, మంగమ్మ, ఫాతిమా, సుజాత, వీరమ్మ, స్వరూప పాల్గొన్నారు.

దేవాలయాలను నిర్మించాలి

మోతె, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కుల, మతాలకు అతీతంగా దేవాలయాలను నిర్మించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురంలో వేంకటేశ్వరస్వామి దేవాలయం శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన పూజల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, బీఆర్ఎస్ నాయకులు, పాల్వాయి సోమేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

గరిడేపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మేకపోతుల గోపి, వినోద దంపతులు తమ కుమార్తె హద్విత పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు చేయూతనందించారు. గరిడేపల్లి మండలం కేంద్రాంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు టిఫెన్ బాక్సులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల తేజగౌడ్, టీచర్ ధనమ్మ, అనంతు సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తా.. సూర్యాపేట అర్బన్: వార్డు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని 17వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్‌మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 17వార్డు చింతలచెరువు ప్రాంతంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సుధాకర్, రేగట్టి సైదులు, అంజయ్య, ప్రభాకర్, మారయ్య, సత్యారావు, తిరుమలేష్, బార్గవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు.. ఆత్మకూర్(ఎస్): మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారుడు నంద్యాల నాగార్జున గ్రామం నుంచి గట్టికల్ వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను ఎక్స్‌కవేటర్ సాయంలో శుక్రవారం తొలగించడంతో పాటు రోడ్డుపై ఉన్న గుంతల్లో మట్టి పోయించి చదును చేయించాడు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు. నాగార్జునను గ్రామస్థులు అభినందించారు.

బాడీ బిల్డర్‌కు సన్మానం.. హుజూర్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగి బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన బాడీ బిల్డర్ రాజు సంజయ్‌ను శుక్రవారం కాలనీవాసులు, పలువురు నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సులువ చంద్రశేఖర్, విజయ్, వెంకన్న, నర్సింహారావు, రమేష్, రాము, రాజ్‌కుమార్, జాకీర్, అశోక్, కొండలు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాపాడుకోవాలి.. హుజూర్‌నగర్: ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఎంఈవో సైదానాయక్ కోరారు. ఆశీర్వాద ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లక్కవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్‌లు, ఐడీ కార్డులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు వసంతరావు, నాగేశ్వరరావు, జీనారాణి వీడ్కోలు సన్మాన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ, శ్రీనివాస్, అశోక్‌కుమార్, నాగశ్రీ, సుధాకర్, హెచ్ఎం జయవాణి పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజ.. మునగాల: మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఆవరణంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప పడి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నరమనేని రామారావు. శ్రీనివాస్‌చారి, భరత్, వెంకన్నస్వామి, సురేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

భిక్షం మృతి సీపీఎంకు తీరని లోటు.. మద్దిరాల: సీపీఎం నాయకుడు పెరుమాళ్ల భిక్షం మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట గోపి, మండల కార్యదర్శి పోలోజు సైదులు అన్నారు. శుక్రవారం మద్దిరాల మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు పెరుమాళ్ల భిక్షం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో దీకొండ ఉపేందర్, కన్నె వీరయ్య, పెరుమాళ్ల భాస్కర్, మోషె, మోహన్, సంజీవ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి.. తుంగతుర్తి: సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలోని వగిరిజన గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ కళా బృందంచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ, హెడ్ కానిస్టేబుల్ గోపీనాయక్, సైదులు, రాంబాబు, కళాబృందం సభ్యులు, యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ..అర్వపల్లి: డ్రగ్స్, గంజాయి, మద్యపానం, ధూమపానం వంటిని నిర్మూలించాలని కోరుతూ శుక్రవారం మండలం తిమ్మాపురం జడ్పీహైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో హెచ్ఎం కుంభం ప్రభాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య, ఉపేందర్, కృష్ణయ్య, కొండ వెంకన్న, రవీందర్, సీనయ్య, శ్రీనివాస్, శేఖర్, మాధవి, రెహనాబేగం, రామాజంనేయులు, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధిద్దాం.. నూతన్‌కల్: అమరుల ఆశయాలను సాదించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. చంద్ర పుల్లారెడ్డి తన జీవితంలో 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపి, భారత విప్లవోద్యమానికి ఎనలేని కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, కిరణ్, పెద్దింటి రంగారెడ్డి, అల్లుబెల్లి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.